# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

2009వ సంవత్సరములో అందరికీ ఆనందము, ఆరోగ్యము, విజ్ఞానము, ఐశ్వర్యము, శాంతి సమకూరాలని సంఘమిత్ర శుభాకాంక్షలను అందజేస్తున్నది. సంఘమిత్ర అక్టోబరు సంచికలోని శీర్షికల గురించి పాఠకుల అభిప్రాయములకు, సూచనలకు ధన్యవాదములు. పాఠకులనుండి కొత్త శీర్షికలను ప్రవేశపెట్టమని, కొన్ని శీర్షికల విషయములో పేజీల సంఖ్యను పెంచమని వస్తున్న ఉత్తరములు - మాకు కాలమును ఎలా సద్వినియోగము చేసుకోవాలనే విషయములో చూపవలసిన శ్రద్ధను గుర్తు చేస్తున్నాయి; కార్యనిర్వాహణాసామర్థ్యముని పెంచుకోవలసిన ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి. సంఘమిత్ర పాఠకుల మనస్సులను రంజింపజేయుటకై మేము మా శక్తి మేరకు కృషి చేస్తున్నాము. '**మేథమేటిక్స్**' శీర్షికను వచ్చే సంచికనుండి తిరిగి ప్రారంభిస్తున్నాము.

సంఘమిత్రలోని సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం!, బాలమిత్ర వంటి శీర్షికలకు సరియైన సమాధానములు పంపినవారికి బహుమతిని ఇవ్వడానికి స్నేహితులను, సంఘమిత్ర శ్రేయోభిలాషులను ముందుకు రావలసినదిగా కోరుతున్నాము. వివిధ సంస్థలు - వారివారి సంస్థ ఆశయములను తెలియజేస్తూ, ఒక పేజీకి మించకుండా ప్రకటనను పంపుతూ, ఏదైనా అంశమునకు బహుమతిని అందజేయవచ్చు. అది ధనరూపేణాగాని, వారి సంస్థను తెలియజేసే ఏ వస్తువైనా, బహుమతి గ్రహీతకు ఉపయోగపడేదిగా ఉంటే చాలు. వివరములకు (314) 395-9516 కి ఫోన్ చెయ్యండి.

గత సంచికలోని పద'చదరంగం', చెప్పుకోండి చూద్దాం!, సమస్యల'తోరణం', "Kids Crossword" లను సాధించడానికి ప్రయత్నం చేసిన వారందరికి మా అభినందనలు. పదచదరంగం సమాధానములు పంపినవారిలో తప్పులు లేకుండా పంపిన **శొంఠి శారద**గారిని విజేతగా నిర్ణయించడం జరిగింది. వారికి బహుమతి త్వరలో పంపబడుతుంది. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు మార్చి 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన E-mail లేదా Postal చిరునామాకు పంపగలరు. పద'చదరంగం' విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **మార్చి 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor, Sanghamitra,
12176 Vivacite Walk, Apt# B,
Saint Louis,
MO 63146.

Phone : (314) 395-9516

E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com